# ! అదీ !

మినీ కథ

## ఎ. కె. రావ్

"డాక్టర్ గారిల్లిదేనా!"

"ఇదికాదు. ఇది పీడర్ గారిల్లు అదిగో ఆ కొబ్బరి చెట్టున్నది డాక్టర్ గారిల్లు"

"అదేలే. మొన్న డాక్టర్ గారు కోఠీలో...."

"కోఠీలో కాదు, నాంపల్లిలో"

"అదేలే. నాంపల్లిలో కలిసినప్పుడు వాళ్లు నల్లకుంటకు యిల్లు మారామన్నార్లే అందుకనీ...."

"నల్లకుంట యిదికాదు. అదే"

"అదేలే. ఇది విజయనగర్ కదా. తెల్సు."

"ఇది విజయనగర్ కాదు. విద్యానగర్"

"అదేలే. ఈవిజయి..."

"విజయి-కాదు... విద్యా...."

"అదేలే ఈ విజ్ఞానగర్‌లోనేగా మన ప్రెసాదుండేది"

"కాదు ఇక్కడ మన వెంకటరావుంటాడు. ప్రసాదుండేది చిక్కడ్‌పల్లిలో."

"అదేలే మొన్న వెంకటరావు ఒకదేగోల-పెళ్ళికి నేను రాలేదని"

"మొన్న పెళ్ళి చేసుకుంది వెంకటరావుగాదు. ప్రభాకర్రావు వెంకటరావుకి పెళ్ళయి నాలుగేళ్ళయింది."

"అదేలే. మొన్నాదివారం వాళ్ళిద్దరూ కలిసొచ్చారుగా ఇంటికి"

"మొన్నొచ్చింది వాళ్ళు కాదు సుధాకరు వాళ్ళ బావమరిది నరసయ్య గారూను."

"అదేలే, మన కూకట్‌పల్లి స్థలంలో ఇల్లెప్పుడు కడ్తున్నామని అడిగారు"

"కూకట్‌పల్లిలో స్థల మెక్కడిదీ?"

"మన స్థలంవుంది ఫతేనగర్‌లో"

"అదేలే. అల్లుడుగారూ."

"అల్లుడుగారేమిటి.... నేను సుజాతని...."

నరె.... నరె ... వెధవగొడవ-నను చెప్పి చావస్తీ" ★

## స్వాతంత్ర్యం

వసంతం వచ్చిందంటూ
గొంతు పగిలేలా కూస్తుంది
ఒక నిర్జీవపు చెట్టు కొమ్మన
నిలిచి కోయిల-
పనివిని విసిగెత్తిన నేను
స్వాతంత్ర్యం వచ్చిందంటూ
నరాలు చిట్లేలా అరిచాను
ఎంగిలెరుగని పొట్టబట్టుకొని-

జి. మాధవి